ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం
వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం
వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXIV/77/2023**

# రాష్ట్ర రైతాంగానికి
# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 27.09.2023 (బుధవారం) నుండి 01.10.2023 (ఆదివారం) వరకు**

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)
భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 26 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుండి 26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 30 నుండి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుండి 26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.**

**హెచ్చరిక:**

రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

**వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు**

- నేలలో సరియైన మోతాదులో తేమ ఉన్నందున యాసంగి పెసర, మినుము, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, కంది, మొక్కజొన్న మరియు ఆముదము పంటలను నీటి పారుదల క్రింద సెప్టెంబర్ 15వ తేదీ నుండి విత్తుకొనుటకు అనుకూలం.
- అదే విధంగా తక్కువ నీటి లభ్యత వలన వరి పంట సాగుచేయని రైతులు ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని ఆరుతడి పంటలైన పెసర, మినుము, కంది, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు మరియు ఆముదము పంటలను సెప్టెంబర్ 15వ తేదీ నుండి నీటి లభ్యతని బట్టి రైతులు పంటలకు తేమ సునితదశలలో నీటిని ఇచ్చి వారికి అనుకూలమైన పంటలను సాగు చేసుకోవాలి.
- **రైతులు ఆకరి దుక్కిలో లేదా విత్తిన 10రోజుల తరువాత ఎకరానికి 50కిలోల డిఎపి ని పైపాటుగా పెసర, మినుము మరియు కంది పంటలలో వేసుకోవాలి.**
- రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులుతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నందున రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- ఉరుములు పిడుగులు పడే సమయంలో రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలకు దూరంగా ఉండవలెను.

వరి

- రాష్ట్రంలో ప్రస్తుతం వరి పంట పిలక దశ నుండి పూత దశలో ఉంది.
- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు, సుడిదోమ మరియు అగ్గి తెగులు కలుగచేసే కారకాలు నివసించి వరి పంటను ఆశించును.
- వరిలో పైపాటుగా రసాయన ఎరువులు దుబ్బు చేసే దశలో మరియు అంకురం తొడిగే దశలో బురద పదునులో మాత్రమే పొలంలో సమానంగా వెదజల్లి మరలా 48 గంటల తర్వాత నీరు పెట్టాలి.
- **వరిలో జింక్ దాతువు లోపం గమనించడమైనది. నివారణకు 2గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.**
- **వరిలో తాటాకు తెగులు గమనించడమైనది. నివారణకు 2మి.లీ. క్వినాల్ ఫాస్ లేదా 2మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 2.5మి.లీ. క్లోర్ పైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **వరిలో రెళ్ళరాల్చే పురుగు గమనించడమైనది. నివారణకు, 0.3మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **వరిలో గింజమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 1మి.లీ. ప్రోపికొనజోల్ + 1మి.లీ. స్పైరోమేసిఫెన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- వరిలో సుడిదోమ గమనించడమైనది. ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు నివారణకు, ఎసిఫేట్ + ఇమిడాక్లోప్రిడ్ @ 1.5గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో పాముపొడ తెగులు గమనించడమైనది. నివారణకు 2 మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 1 మి.లీ. ప్రోపికొనజోల్ లేదా 2 మి.లీ. వాలిడామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో కాండం కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ ప్రోపికొనజోల్ లేదా 2.0 మి.లీ హెక్సాకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో తాటాకు తెగులు గమనించడమైనది. నివారణకు, 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 2.5 మి.లీ క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో ఆకుముడత గమనించడమైనది. నివారణకు, 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లేదా 0.1మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 1.5 మీ.లీ. లేదా

కాసుగామైసిన్ 2.5 మి.లీ. లేదా ట్రైసైక్లోజోల్ + మ్యాంకోజేట్ మిశ్రమ మందు 2.5గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- వరిలో ఆకుల కొనలనుండి క్రింది వైపుకు ఎండినట్లయితే బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులుగా గమనించవలెను. నివారణకు
  - నత్రజని ఎరువులను వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి మరియు పొలం నుండి నీటిని తీసివేయాలి.
  - ప్లాంటోమైసిన్ 0.2గ్రా. + కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా. లేదా అగ్రిమైసిన్ 0.4గ్రా. + కాపర్ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో ఉల్లికోడు ఆశించే ప్రాంతాలలో నాటిన 10 నుండి 15 రోజులలో ఎకరానికి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3G లేదా 6 కిలోల ఫిప్రోనిల్ 0.3G గుళికలను పొలంలో వేసుకోవాలి.
- వరిలో పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కాండంతొలుచు పురుగును గమనించినట్లయితే నివారణకు 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3G లేదా 8 కిలోల కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 4G లేదా 4 కిలోల క్లోరాంట్రినిలిప్రోల్ 0.4G లేదా 6 కిలోల ఫిప్రోనిల్ 0.3G గుళికలను పొలంలో వేసుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు నివారణకు పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున వేసిన రైతులు పొట్ట దశలో 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## ప్రత్తి

- రాష్ట్రంలో ప్రత్తి పంట పూత నుండి కాయ అభివృద్ధి దశలో ఉంది (65-90 DAS).
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా 20 మరియు 40 రోజుల వయసున్న పంటకు మొక్కలకు 5 సెం.మీ. దూరంలో మరియు అంతే లోతులో వేసి మట్టితో కప్పవలెను.
- **ప్రత్తిలో ఫ్యుజేరియం ఎండు తెగులు గమనించడమైనది. నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా 1గ్రా. కార్బెండజిమ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదల్ల చుట్టూ పోయాలి.**
- **ప్రత్తిలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు**
  - **గుడ్లు మరియు పిల్ల పురుగులను జల్లెడఆకులతో సహా సేకరించి నాశనం చేయాలి**
  - **ముందు జాగ్రత్తగా 5శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి**
  - **ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు నివారణకు 1మి.లీ. నోవల్యూరాన్ లేదా 0.5గ్రా. ఇమమేక్ టిన్ బెంజోఏట్ లేదా 0.3మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

- **ప్రత్తిలో కాండం తొలుచు ముక్కు పురుగు గమనించడమైనది.  నివారణకు 2.5మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 2మి.లీ. ప్రోఫినోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **ప్రత్తిలో ఆకుచుట్టు పురుగు గమనించడమైనది.  నివారణకు, 1.5గ్రా. ఎసిఫేట్ + 5మి.లీ. వేపనూనె మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- ప్రత్తిలో వడలు తెగులు గమనించడమైనది.  నివారణకు వడలు తెగులు సోకిన మొక్కల మొదళ్ళు తడిచేల 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి.  అలాగే పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులైన మల్టీ కె (13:0:45) లేదా 10 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పోషకాలను పంటపై పిచికారి చేయాలి.
- ప్రత్తిలో మెగ్నీషియం లోపం గమనించడమైనది.  మెగ్నీషియం ధాతు లోప నివారణకు 10 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ ను లీటరు నీటికి కలిపి 7-10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ప్రత్తిలో పిండినల్లి గమనించడమైనది.  నివారణకు
  - పొలం చుట్టు ఉన్న కలుపు మొక్కలను నివారించాలి
  - 3 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 2గ్రా. ఎసిఫేట్ + 1మి.లీ. ట్రైటాన్ లేదా సోడోవిట్ లేదా 0.5 to 1.0 గ్రా. సర్ఫ్ మందును లీటరు నీటికి కలిపి మొక్క పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.
- ప్రత్తిలో గులాబి రంగు పురుగు గమనించడమైనది.  నివారణకు
  - పొలంనుండి గుడ్డి పురుగులను ఏరి నాశనం చేయాలి.
  - నివారణకు 2మి.లీ. క్వినాల్ ఫాస్ లేదా 1.5గ్రా. థయోడికార్బ్ లేదా 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమేక్టిన్ బెంజోయేట్ మందును లీటరు నీటికి కలిపి వారం నుండి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో రసం పీల్చే పురుగులు గమనించడమైనది.  నివారణకు
  - ముందు జాగ్రత్తగా కాండానికి మందు పూసే పద్ధతిలో మోనోక్రోటోఫాస్ + నీరు (1:4 నిష్పత్తి) మిశ్రమ ద్రావణాన్ని 30 మరియు 45 రోజుల పంట దశలో కాండం మీద పూయాలి.
  - పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె, పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు నివారణకు 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- ప్రత్తిలో పెనుబంక గమనించడమైనది. నివారణకు, ఫ్లునికామిడ్ 0.4గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- రాష్ట్రంలో మొక్కజొన్న పంట కంకి ఏర్పడే దశ నుండి గింజ గట్టిపడే దశలో ఉంది (55-80 DAS).
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు పైపాటుగా ఎకరాకు 50 కిలోల యూరియా మరియు 17 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ను పంట పూత దశలో మొక్కలకు 5 సెం.మీ. దూరంలో మరియు అంతే లోతులో వేసి మట్టితో కప్పవలెను.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించడమైనది. నివారణకు
  - 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.
  - మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను .

## సోయాచిక్కుడు

- రాష్ట్రంలో సోయాచిక్కుడు పంట పూత నుండి పిందె మరియు గింజ గట్టిపడే దశలో ఉంది (70-90 DAS).
- సోయాచిక్కుడులో పెంకు పురుగు గమనించడమైనది. నివారణకు, 0.3మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లేదా 0.5గ్రా. ఇమమేక్టిన్ బెంజోయేట్ లేదా 3.0 మి.లీ. ఇథియాన్ లేదా 0.7మి.లీ. బీటా సైఫ్లుత్రిన్ + ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- సోయాచిక్కుడులో పొగాకు లద్దె పురుగు నివారణకు, 1 మి.లీ. నోవల్యూరాన్ లేదా 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ 20% EC లేదా 1.5 గ్రా. థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- అంత్రాక్నోస్ ఆకుమచ్చ మరియు కాయకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 1.0మి.లీ. ప్రోపికోనజోల్ లేదా 2.5గ్రా. టేబుకొనజోల్ + సల్ఫర్ లేదా 1.5గ్రా. పైరక్లోస్ట్రోబిన్ + ఇపక్సీకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- సోయాచిక్కుడులో వేరుకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ లేదా 0.5గ్రా. టేబుకొనజోల్ + ట్రిఫ్లాక్సిస్ట్రోబిన్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.
- సోయచిక్కుడులో పల్లాకు తెగులు గమనించడమైనది. నివారణకు

- ఒకవేళ తెగులు కొన్ని మొక్కలకు మాత్రమే సోకినట్లయితే తెగులు సోకిన మొక్కలను పొలం నుండి పీకి కాల్చి వేయవలెను.
- ఎకరాకి 10 పసుపు రంగు జిగురు అట్టలను అమర్చి తెల్లదోమ ఉధృతిని నివారించవలెను.
- తెగులు వ్యాప్తి చెందకుండా నివారించడానికి 1.25గ్రా. డైఫెన్ థైయూరాన్ లేదా 1.5 మి.లీ. ట్రైజోఫాస్ లేదా 1.0 గ్రా ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కంది**

- రాష్ట్రంలో కంది పంట మొక్క దశ నుండి శాకీయ దశలో ఉంది (55-90 DAS).
- వర్షాధార పంటలలో చివరి అంతర కృషి తరువాత గొడ్డు చాలు వేయడంద్వారా నేలలో తేమను సంరక్షించుకోవచ్చు.
- ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని అంతర కృషి చేసి కలుపు నివారించి నేలలో తేమను సంరక్షించుకోవాలి.
- **కందిలో శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.**
  - **శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.**
  - **శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.**
  - **పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.**
  - **ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. క్వినాల్ ఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- కందిలో ఆకుచుట్టు పురుగు గమనించడమైనది. నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్ఫాస్ 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పేరుశనగ**

- **పేరుశనగలో ఆకుముడత పురుగు గమనించడమైనది. నివారణకు 2.5మి.లీ. క్లోరిపైరిపాస్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

**మిరప**

- **మిరపలో పచ్చ రబ్బరు పురుగు గమనించడమైనది. నివారణకు**
  - **ఎకరానికి 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి**
  - **గుడ్లు మరియు పిల్ల పురుగులను ఏరి నాశనం చేయాలి.**

- **నివారణకు 0.5మి.లీ. ఫ్లూబెండమైడ్ + థయోక్లోప్రిడ్ లేదా 1.2మి.లీ. ఏమమేక్టిన్ బెంజోఏట్ + ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

- మిరపలో తామర పురుగులు గమనించడమైనది. నివారణకు, 1.5గ్రా. అసిఫేట్ లేదా 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3గ్రా. థయోమిథాక్సం లేదా 1.0గ్రా. డైఫెన్ థయోరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో వేరు పురుగు గమనించడమైనది. నివారణకు, 2.5మి.లీ. క్లోర్ పైరిఫాస్ లేదా 1.0గ్రా. ఇమిడాక్లోప్రిడ్ + ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేలా పిచికారి చేయాలి.
- మిరపలో కోయినోఫొర కొమ్మకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో ఎండుతెగులు గమనించడమైనది. నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా 2.5గ్రా. మాంకోజేబ్ లేదా 1మి.లీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో జెమిని వైరస్ (ఆకుముడత) తెగులు గమనించడమైనది. నివారణకు
  - వ్యాధి సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి
  - పొలం లో కలుపు మొక్కలను నివారించాలి.
  - పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున అమర్చాలి.
  - నివారణకు 1.5 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ లేదా 1.0 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ + ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**వంగ**

- వంగలో రసం పీల్చే పురుగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి ప్రధాన పొలంలో పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్.

**టమాట**

- **టమాటలో పొగాకు లద్దెపురుగు, శనగ పచ్చ పురుగు మరియు సూది పురుగుల నివారణకు**
  - **ఉధృతిని గమనించడానికి ఎకరాకు 10 చొప్పున లింగాకర్షకబుట్టలు అమర్చుకోవాలి.**
  - **అజాడిరక్టిన్ (వేపనూనె) 10000 పి.పి.ఎం 2-3 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయాలి.**

- **ఈ పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

- టమాటలో ఆకుమాడు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. మాంకోజేబ్ లేదా 1 మిలీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పసుపు**

- పసుపులో దుంప, వేరుకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 2గ్రా. కాప్టాన్ లేదా 3గ్రా. కాపర్ఆక్సీక్లోరైడ్ మందును మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.
- దుంప తొలుచు ఈగ ఆశించకుండా ముందు జాగ్రత్త చర్యగా ఎకరాకు 100కిలోల వేప పిండిని మొక్కల మధ్య వేయాలి.

**మామిడి**

- ఈ మాసం చివరలో పొలం దున్నాలి. దీని వల్ల కలుపు నివారించబడటమే కాకుండా నిద్రావస్థలో ఉన్న పురుగులు నశిస్తాయి. నేల గుల్లబారి నేల నుండి తడి ఆవిరై పొడిగా తయారై బెట్ట పరిస్థితులు ఏర్పడతాయి. దీని వల్ల పూత రెమ్మలు త్వరగా ముదిరి పూతకు సిద్ధమై శాఖీయ పెరుగుదల తగ్గుతుంది.

**బత్తాయి**

- బత్తాయిలో మంగు నల్లి గమనించడమైనది. నివారణకు, 1 మి.లీ. స్పైరోమేసిఫెన్ లేదా 3మి.లీ. డైకోఫాల్ లేదా 2మి.లీ. ఇథియాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**Bulletin No. XXXIV/77/2023**

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

**FROM DATE: 27.09.2023(Wednesday) TO 01.10.2023 (Sunday)**

**Grameen Krishi Mausam Seva (GKMS Project)**

## INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During last three days, heavy rains occurred at isolated places and light to moderate rains occurred at many places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 26°C to 34°C and 21°C to 26°C respectively.

## Forecasted weather for the next 5 days:

**As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur at many places over different parts of the state during next five days. The maximum and minimum temperatures are likely to range between 30°C to 35°C and 21°C to 26°C respectively.**

## Warnings:

Thunderstorm accompanied with lightning very likely to occur at isolated places over Telangana during next five days.

## Weather based Agromet Advisories

- In view of the optimum soil moisture take up sowing of Yasangi Greengram, Blackgram, Groundnut, Sunflower, Redgram, Maize and Castor crops under irrigated situation from September 15th onwards.
- In view of the receipt of the recent rains farmers are advised to take ID crops like Greengram, Blackgram, Redgram, Jowar, Maize, Groundnut, Sunflower and Castor from September 15th onwards depending upon the water available in areas where the water is not sufficient to take the rice crop.
- Farmers are advised to take the suitable crop and irrigate the crop at moisture sensitivity stage depending upon the water availability.
- **Farmers are advised to apply 50 kg DAP per acre of Greengram, Blackgram and Redgram as a basal dose.**
- In view of the thunderstorm forecast at isolated places, farmers are advised not to stand under the trees and don't allow the Cattle / Goats / Sheep's to take shelter under trees.
- Farmers are advised to not to stand nearer to electric poles and electric wires.

### Rice

- Crop is at tiller initiation to flowering stage.
- Farmers are advised to keep the paddy field bunds clean as the weeds present on the bunds acts as a alternate host for paddy Stem Borer, BPH and Blast.
- Farmers are advised to apply Nitrogen and Potassic fertilizers at maximum tillering stage and at panicle initiation stage as top dressing by draining out the water temporarily from the field and let the water 48 hours after application.
- **Incidence of Zinc Deficiency was observed in Rice. To control, spray Zinc Sulphate @ 2 g per liter of water twice at weekly interval.**
- **Incidence of Hispa is noticed in Rice. To control, spray Quinalphos @ 2 ml or Profenophos @ 2 ml or Chlorpyriphos @ 2.5 ml per litre of water.**
- **Incidence of Cutworm is noticed in Rice. To control, spray Chlorantriniliprole @ 0.3 ml per liter of water.**
- **Incidence of Grain Discoloration is noticed in Rice. To control, spray Propiconazole @ 1 ml + Spiromesifen @ 1ml per liter of water.**
- Incidence of BPH is noticed in Rice. To control spray Acephate + Imidachloprid @ 1.5 g per liter of water if incidence is less.
- Incidence of Sheath Blight is noticed in Rice. To control spray Hexaconazole @ 2ml or Propiconazole @ 1 ml or Validamycin @ 2 ml per liter of water.

- Incidence of Stem Rot disease is noticed in Rice. To control spray Propiconazole @ 1 ml or Hexaconazole @ 2 ml per liter of water.
- Incidence of Leaf Folder is noticed in Rice. To control, spray Cartap Hydrochloride @ 2 g or Chlorantriniliprole @ 0.4 ml or Flubendiamide @ 0.1 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for incidence of Blast disease in rice. Monitor the incidence of the disease and if noticed, spray Tricyclazole @ 0.6 g or Isoprothiolane @ 1.5 ml or Kasugamycin @ 2.5 ml or Tricyclazole + Mancozeb @ 2.5g per litre of water.
- Incidence of BLB is noticed in rice.
  - If the leaf tips are started drying from top to bottom indicates the incidence of BLB.
  - Advised not to apply nitrogen fertilizers temporarily and drain out the water from the fields also.
  - Advised to spray Plantomycin @ 0.2 g + Copper Oxy Chloride @ 3 g or Agrimycin 0.4g + Copper Oxy Chloride 3 g per liter of water.
- Farmers are advised to apply Carbofuran 3G granules @ 10kg or Fipronil 0.3 G @ 8 kg per acre within 10 to 15 days after transplanting as preventive measure against Gall Midge.
- Farmers are advised to apply Carbofuran 3G @ 10 kg or Cartap Hydro Chloride 4G @ 8 kg or Chlorantriniliprole 0.4G @ 4 kg or Fipronil 0.3G @ 6 kg per acre at tillering stage (15 days after transplanting) as a preventive measure against Stem Borer.
- Farmers are advised to spray Chlorantriniliprole @ 0.3 ml or Tetraniliprole @ 0.5 ml per liter of water at booting stage, those who are already applied Carbofuran 3G granules @ 10 kg per acre at Tiller Initiation to Tillering stage in endemic areas.

## Cotton

- Crop is at flowering to boll development stage (65-90 DAS).
- In view of the recent rains farmers are advised to apply 25 kg urea and 10 kg Muriate of Potash per acre as top dressing at 40 and 60 days after sowing of Cotton crop under moist conditions, by pocketing method at 05 cm away from the plants under rainfed situation.
- **Incidence of Fusarium Wilt is noticed in cotton. To control, soil drench with Copper-Oxy-Chloride @ 3 g or Carbendazim @ 1g per liter of water.**
- **Incidence of Spodoptera is noticed in cotton. To control,**
  - **Manually collect and destroy egg masses and newly emerged larvae**
  - **Initial stage advised to spray 5% NSKE**
  - **Advised to spray Novaluron @ 1 ml or Emamectin Benzoate @ 0.5g or Flubendiamide @ 0.3 ml per liter of water.**
- **Incidence of Stem Weevil is noticed in cotton. To control, spray Chlorpyriphos @ 2.5 ml or Profenophos @ 2 ml per liter of water.**
- **Incidence of Leaf Roller is noticed in cotton. To control, spray Acephate @ 1.5 g + Neem Oil @ 5 ml per liter of water.**
- Incidence of Para Wilt is noticed in cotton. To control, soil drench with Copper-Oxy-Chloride @ 3 g per liter of water twice at weekly interval and foliar spray of Multi-k (13:0:45) or Urea @ 10 g per liter of water twice at weekly interval.
- Magnesium Deficiency is noticed in cotton, to correct Magnesium Deficiency spray Magnesium Sulphate @ 10g per litre of water twice at 7-10 days interval.
- Incidence of Mealy Bug is noticed in cotton. To control
  - Remove the weeds and keep the bunds clean
  - Profenophos @ 3 ml or Acephate @ 2g + Triton or Sodovit @ 1ml or Surf @ 0.5 to 1.0 g per liter of water.
- Incidence of pink boll worm is noticed in Cotton. To control advised to follow IPM measures

  - Collect and destroy the affected rosette flowers
  - If needed go for spraying of Quinalphos @ 2.0 ml or Thiodicarb @ 1.5g or Chlorpyriphos @ 2.5 ml or Emamectin Benzoate @ 0.4g per liter of water at 7-10 days interval.
- Sucking pests incidence is noticed in cotton.
  - As a prophylactic measure advised to go for stem application of Monocrotophos + Water at 30 and 45 days after sowing in the ratio of 1:4.
  - If incidence is very low advised to go for spraying of Neem oil @ 5 ml. If incidence is severe spray Acephate @ 1.5 g or Monocrotophos @ 1.6 ml or Acetamiprid @ 0.2 g per liter of water.
  - Incidence of Aphids is observed in Cotton. Advised to spray Flonicamid @ 0.4g per liter of water.

## Maize

- Crop is at tasseling to ear formation and grain hardening stage (55-80 DAS).
- Farmers are advised to apply 50kg Urea + 17 kg Muriate of Potash per acre as top dressing at tasseling stage under moist conditions in maize crop by pocketing method.
- Incidence of Fall Army Worm is observed in maize.
  - To control spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water inside the whorls.
  - Farmers are advised to apply mixture of Sunnam (Calcium) + Sand (1:9 ratio) in the whorls of maize plant at knee high stage to control the Fall Army Worm.

## Soybean

- Soybean crop is at flowering to pod formation and grain hardening stage (70-90 DAS).
- Incidence of Stem Girdler is noticed in soybean. To control spray, Chlorantriniliprole @ 0.3 ml or Emamectin Benzoate @ 0.5g or Ethion @ 3 ml or Beta Cyfluthrin + Imidacloprid @ 0.7 ml per liter of water.
- To control Spodoptera in Soybean, advised to spray Novaluron @ 1 ml or Chlorpyriphos @ 2.5 ml or Thiodicarb @ 1.5g per liter of water.
- Incidence of Anthracnose Leaf Spot and Pod Blight is noticed in Soybean. To control, spray Propiconazole @ 1.0 ml or Tebuconazole + Sulphur @ 2.5g or Pyraclostrobin + Epoxyconazole @ 1.5 g per liter of water.
- Incidence of Charcoal rot disease in noticed in soybean. To control soil drench with Copper-Oxy-Chloride @ 3 g or Tebuconazole + Trifloxystrobin @ 0.5g per litre of water.
- Incidence of Yellow Vein Mosaic Virus is noticed. To control,
  - If few plants are affected advised to up root the affected plants and burn them.
  - Further advised to install 10 yellow sticky traps per acre on community basis.
  - To control further spread of YVMV advised to spray Diafenthiuron @ 1.25 g or Triazophos @ 1.5 ml or Acephate @ 1.0 g per litre of water to control the insect vector.

## Redgram

- Crop is at seedling to branching stage (55-90 DAS).
- Farmers are advised to form dead furrows or conservation furrows after last Intercultivation in flat method of sowing to conserve the moisture.
- Farmers are advised to go for Intercultivation wherever rainfall received to control weeds and to conserve the moisture.
- **To control Helicoverpa in Redgram, adopt the following measures**
  - **Arrange 10-15 bird perches per acre to facilitate picking up of larvae**
  - **Arrange 4 pheromone traps per acre to monitor the pest**

- **Spray 5 % NSKE to kill the eggs and early instar larvae**
- **At initial stages advised to spray Acephate @ 1.5 g or Quinalphos @ 2 ml per liter of water.**

- Incidence of Leaf Webber is noticed in Redgram. To control, spray Monocrotophos @ 1.6 ml or Quinalphos @ 2.5 ml or Chlorpyriphos @ 2.5 ml per liter of water.

## Groundnut

- **Incidence of Leaf Miner is noticed in groundnut. To control, spray Chlorpyriphos @ 2.5 ml or Acephate @ 1.5g per liter of water.**

## Chilli

- Incidence of Thrips is noticed in chillies. To control, spray Acephate @ 1.5g or Fipronil @ 2 ml or Thiamethoxam @ 0.3g or Diafenthiuron @ 1 g per liter of water.
- Incidence of Root Grub is noticed in chillies. Advised to go for drenching of Chlorpyriphos @ 2.5 ml or Imidachloprid + Fipronil @ 1g pet liter of water.
- Incidence of Coneophora stem rot is noticed in Chillies. To control, spray Pyraclostrobin + Metiram @ 3 g per liter of water.
- **Incidence of Green Worm is noticed in chillies. To control,**
  - **Arrange 10-15 bird perches per acre**
  - **Collect and destroy the eggs and larvae**
  - **Advised to spray Flubendiamide + Thiacloprid @ 0.5 ml or Emamectin Benzoate + Fipronil @ 1.2 ml per liter of water.**
- Incidence of wilt is noticed in chillies. To control spray Copper-Oxy-Chloride @ 3 g @ Mancozeb @ 2.5 g or Propiconazole @ 1 ml per liter of water.
- Incidence of Gemini virus is noticed in chillies. To control
  - Advised to uproot the affected plants.
  - Advised to remove the weeds in and around the fields.
  - Arrange yellow sticky traps 8-10 per acre.
  - Advised to spray Pyriproxyfen @ 1.5 ml or Pyriproxyfen + Fenpropathrin @ 1.0 ml per liter of water.

## Brinjal

- As a prophylactic measure to control sucking pests advised to go for spraying of Neem oil @ 5 ml per liter of water in the main field.
- To control shoot and fruit borer install 08-10 pheromone traps per acre followed by spraying of Neem Oil 10000 PPM @ 3 ml per liter of water as prevent measure. Pinching of shoot tips is also advised. If incidence is more spray Flubendiamide @ 0.25 ml or Emamectin Benzoate @ 0.4 g.

## Tomato

- Incidence of Early Blight is noticed. To control, spray Mancozeb @ 3 g or Propiconazole @ 1ml per liter of water.
- **To control Spodoptera, Helicoverpa and Ping Worm.**
  - **Arrange 10 pheromone traps per acre to monitor the incidence**
  - **As a preventive measure during initial stage spray Azadirachtin 10000 PPM @ 3 ml per liter of water.**
  - **If incidence is more spray Novaluron @ 1.5 ml or Emamectin Benzoate @ 0.4g or Flubendiamide @ 0.25 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.**

## Turmeric

- Incidence of Rhizome Rot disease is noticed in Turmeric. To control, soil drench with Captan @ 2g or Copper Oxy Chloride @ 3 g per liter of water.
- As a prevent measure, to control rhizome fly apply 100 kg of Neem Cake powder per acre in between the rows.

## Mango

- Advised to go for Intercultivation by the end of this month to control weeds and to create dry conditions. This will arrest the vegetative growth of the fruiting branch and helps to initiate the early flowering.

## Sweet Orange

- Incidence of Mite (Mangu Nalli) is noticed in Sweet Orange. To control, spray Spiromesifen @ 1 ml or Dicofol @ 3 ml or Ethion @ 2 ml per liter of water.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**